# ముఖ్యమంత్రి లేఖ రాసిన మాజీ మంత్రి

**వనపర్తి జులై 3 (చైతన్య గళం):** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం లేఖ రాశారు వనపర్తి నియోజకవర్గంలో తన హయాములో 2018 డిసెంబర్ నుండి 2023 నవంబర్ వరకు 5సంవత్సరాలలో దాదాపు 17వేల ముఖ్యమంత్రి సహాయనిధులు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ నిధులు నాటి ముఖ్యమంత్రి హోదాలో కె.సి.ఆర్ మంజూరు చేశారని ఇంకా 1500 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అందులో 500 దరఖాస్తుల సహాయ నిధులు మంజూరు అయి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి మంజూరు అయిన చెక్స్ జిల్లా కలెక్టర్ ద్వారా పంపిణీ


SINGIREDDY NIRANJAN REDDY

Dated: 03-07-2024

To
The Hon'ble Chief Minister,
Telangana State,
Hyderabad.

Sir,

Sub: CMRF Cheques - Wanaparthy Constituency - Reg.

I am to inform that during my tenure as Minister for Agriculture/M.L.A. Wanaparthy I have submitted the C.M.R.F. applications of the Constituency people before last Assembly elections for sanction. Owing to the election code and elections, some of them were sanctioned and cheques were prepared. But some of those applications are pending disposal.

Now, I request that the C.M.R.F. cheques pertaining to Wanaparthy Constituency may kindly be handed over to the District Collector, Wanaparthy or the same may be sent directly to the parties by post. It will be inappropriate to handover such cheques to the present M.L.A. as he did not submit such applications. Further pending applications either may be sanctioned or be returned to the concerned applicants.

I appreciate your kind concern in this regards.

With regards,

(S. NIRANJAN REDDY)

చేయాలని లేదంటే నేరుగా లబ్దిదారులకు పోస్ట్ ద్వారా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. మంజూరు అయిన సి.ఎం రిలీఫ్ ఫండ్స్ నేను దరఖాస్తు చేయగా మంజూరు అయినాయి అని వాటిని ప్రస్తుత ఎమ్మెల్యే తాను మంజూరు చేసినట్లు పంపిణీ చేయడాన్ని నేను అక్షేపిస్తున్నాను.కాబట్టి కలెక్టర్ ద్వారా కానీ నేరుగా లబ్దిదారులకు పోస్ట్ ద్వారా గాని అందజేయాలని మాజీ మంత్రి లేఖలో పేర్కొన్నారు.అదేవిధంగా పెండింగ్లో ఉన్న 1000 దరఖాస్తుల సి.ఎం రిలీఫ్ ఫండ్స్ త్వరగా మంజూరు చేయగలరని విజ్ఞప్తి చేస్తూ మంజూరు చేయలేని యెడల దరఖాస్తులు,లబ్దిదారులకునేరుగా పంపిస్తూ కారణాలు వివరించాలని లేఖలో పేర్కొన్నారు. నా విజ్ఞప్తి మన్నిస్తారని లేఖలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన ప్రజాప్రతినిధులు



**పాలమూరు జూలై 3 (చైతన్య గళం):** మహబూబ్ నగర్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ధారావత్ జానకిని షాద్ నగర్ నియోజకవర్గం స్థానిక ప్రజాప్రతినిధులు కలిశారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం ఉప్పరి గడ్డ మాజీ సర్పంచ్ సుమితా చందు నాయక్, కుందేలు కుంట తండా మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, రవీందర్, మల్లేష్ నాయక్ లు నూతన ఎస్పీ ధారావత్ జానకిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గోపాల్పేట తహసిల్దార్ ఎస్.శ్రీనివాసులు



**గోపాలపేట జులై 3 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా గోపాలపేట మండలం జింకల బీడు తాండాకు చెందిన మూడవ పాండు అనే వ్యక్తి దగ్గర బుధవారం సాయంత్రం 8 రూపాయలు లంచం తీసుకుంటూ తాసిల్దార్ ఎస్ శ్రీనివాసులు ఏసీబీ అధికాం ులకు పట్టుబడ్డాడు... మూడవత్ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా తహాసిల్దార్ 8 వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ముందస్తుగా పథకం ప్రకారం వలపన్నిన అధికారులు బుధవారం తహాసిల్దార్ శ్రీనివాసులకు బాధితుడు ఎనిమిది వేల రూపాయలను ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్టు చేశారు.

# డాక్టర్లు,సిబ్బంది సరైన సమయానికి విధులకు హాజరు కావాలి.

**-రోగులకు అవసరమైన చికిత్స అందించి మందులు ఇవ్వాలి.**

**-శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ శశాంక.**

**శంషాబాద్ జులై 3 (చైతన్య గళం):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ శశాంక.బుధవారం శంషాబాద్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని PHC జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఇందులో భాగంగా కలెక్టర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తోపాటు పేషెంట్లకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు.డాక్టర్లు, సిబ్బంది విధులకు సరైన సమయానికి హాజరు కావాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను కసరకుండా వారికి వైద్యం అందించాలన్నారు. రోగులకు అవసరమైన చికిత్స అందించి మందులు అందజేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ తనిఖీ లో శంషాబాద్ తహాశీల్దార్ నాగమణి, డాక్టర్లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు...

## ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం



**ఆమనగల్లు జులై 3 (చైతన్య గళం):** నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన ఎంపీ మల్లు రవికి బుధవారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్పోర్టులో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వసుపుల జంగయ్యలు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం నాయకులు



**ఇబ్రహీంపట్నం జూలై 3 (చైతన్య గళం):** ఇబ్రహీంపట్నం , మంచాల : బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు తీర్చాలంటు బిజెవైఎం మండల అధ్యక్షుడు రాజా గౌడ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా గౌడ్ , రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ధన్నె భాషయ్య మాట్లాడుతూ నీళ్లు నిధులున నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అన్నారు.మంచాల మండల అధ్యక్షులు పండాల జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కొండల్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, బిజెవైయం జిల్లా అధికార ప్రతినిధులు గౌర వెంకటేష్, మామిడి శివ గౌడ్, దూసరి సందీప్ గౌడ్, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి దండేటికార్ విజయ్, మండల అధ్యక్షులు సిద్దిన్నగారి వెంకట్ రెడ్డి,రాజు, వెంకటేష్ పాల్గొన్నారు .

## రైతు బజార్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

**-ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**ఎల్బీనగర్ జూలై 3 (చైతన్య గళం):** ఎల్బీనగర్ కొత్తపేటలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతు బజార్ ను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ల రామ్ నర్సింహా గౌడ్?తో కలిసి మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబిత ఇంద్రారెడ్డి పరిశీలించారు. రైతు బజార్ లోని వ్యాపారాస్తులు, వినియోగదారులు, రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో మార్కెటింగ్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి చిలుక నర్సింహా రెడ్డి, రైతు బజార్ కార్యదర్శి స్రవంతి రెడ్డి, స్వరూప రెడ్డి, మహమ్మద్ ఖాన్, డీఈ రవీందర్, భారాస పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, రైతు బజార్ సిబ్బంది, రైతులు, వ్యాపారాలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఉద్యమకారుడు కూన స్కైలాబ్ కుటుంబాన్ని పరామర్శించిన

**- ఉప్పల వెంకటేష్**



**వెల్దండ జులై 3 (చైతన్య గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు కూన స్కైలాబ్ మాతృమూర్తి కిష్టమ్మ మరణించడం జరిగింది. ఈరోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నగారు స్కైలాబ్ ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పడం జరిగింది.ఉప్పల వెంకటేష్ వెంట దారమోని గణేష్, పూరి రమేష్, నిరంజన్, ప్రసాద్, శ్రీను,చంద్రశేఖర్, మేకల శ్రీనివాసులు, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## సురారం కట్ట మైసమ్మ చెరువు లో మహిళ మృతదేహం



**కుత్బుల్లాపూర్ జులై 3 (చైతన్య గళం):** సురారం పోలీస్ స్టేషన్ పరిధి కట్ట మైసమ్మ చెరువు లో మహిళ మృతదేహం లభ్యమైంది.రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన మహిళగా గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకి సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బ్రిడ్జికి సంబంధిత ఇంజనీర్ తోని ఆనందన్న మాట్లాడడం జరిగింది



**కల్వకుర్తి జులై 3 (చైతన్య గళం):** ఈరోజు తిరుపతి హైవే బైపాస్ దగ్గర కుర్మిద్దకు వెళ్లే దారికి బ్రిడ్జ్ కొరకై బ్రిడ్జికి సంబంధిత ఇంజనీర్ తోని ఆనందన్న మాట్లాడడం జరిగింది బ్రిడ్జి వేయకుండా ఉంటే ఇక్కడ కురుమిద్ద వెళ్లే ప్రజలకు గాని అక్కడ ఉన్న తండాలో మరియు గ్రామాల ప్రజలకు ఇబ్బంది జరుగుతుంది కాబట్టి ఇంకా యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఇక్కడ బ్రిడ్జి కచ్చితంగా అవసరమని హైవే సిబ్బందికి కోరడం జరిగింది అందుకుగాను వాళ్లు ఎమ్మెల్యే ద్వారా ఒక లెటర్ మాకు ఇప్పించండి దానికి ఇన్స్ట్రుమెంట్ వేసి మేము ప్లాన్ చేస్తామని వాళ్లు చెప్పడం జరిగింది కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కురుమిద గ్రామ సర్పంచ్ రవి మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ మాజీ సర్పంచ్ శేఖర్ మరియు మైనార్టీ నాయకులు సుభాని భాస్కర్ ఉన్నారు

## అమనగల్లు ఎస్.ఐ శ్రీనివాసులుకి శుభాకాంక్షలు తెలిపిన




**ఆమనగల్లు జులై 3 (చైతన్య గళం):** రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల గురువారం బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ శ్రీనివాసులుని బుధవారం పోలీస్ స్టేషన్లో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ఆరాధ్యదైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ శ్రీనివాసులుకి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మండలంలో ఉత్తమ సేవలు అందించి మండలాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్లాలని శాంతి భద్రతల విషయంలో మండలాన్ని కాపాడాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నేతలు శ్రీను,తెనాలి,భాస్కర్,కిషన్,జయందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

